## 22న పిఎం ఇజిపిపై అవగాహన సదస్సు

### జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ రవీందర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి , నవంబరు 20, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఖాధీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం (పిఎంఇజిపి) పై ఈ నెల 22న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ రవీందర్ పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని జీడిమెట్ల ఇండస్ట్రీయల్ అసోసిషియేషన్ బిల్డింగ్ ఐడిఎ జీడిమెట్లలో అవగాహణ సదస్సు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో పథకం విధి విధానాలు, ధరఖాస్తు విధానం, కావాలసిన పత్రాలు పలు వాటిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 18సంవత్సరాలు పైబడిన వ్యక్తులు, స్వయం సహాయక బృందాలు, సొసైటీ చట్టం 1860కింద నమోదైన సంస్థలు, ఉత్తత్తి సహకార సంఘాలు, ట్రస్టులు ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులని అన్నారు. తయారీ రంగ పరిశ్రమలకు గరిష్టంగ ప్రాజెక్టు వ్యయపరిమితి 50లక్షల రూపాయలు అని, సేవా రంగ పరిశ్రమలకు 20లక్షలు, ఈ పథకంలో 25శాతం నుంచి 35శాతం వరకు సబ్సిడీని పొందవచ్చన్నారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లాలోని నిరుద్యోగులు యువతీ,యువకులు, పాల్గొనాలని రవీందర్ కోరారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## కుల్కచర్లలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**కుల్కచర్ల, నవంబర్20,ప్రభాతవార్త;** కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని సరైన గుర్తింపు రావాలంటే కాంగ్రెస్ పార్టీలో చేరాలని వికారా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు మాజి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు రాంమోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టిలో చేరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి ఎవరూ ఊహించని విదంగా విజయం సాదిస్తుందని రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణలో పార్టి బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి కుల్కచర్ల మండల అద్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్,ప్రదాన కార్యదర్శి గోపాల్‌నాయక్,గ్రామ అద్యక్షుడు షర్పుద్దిన్,యూత్ అద్యక్షుడు ఉప్పు సోమలింగం, ఉపాద్యక్షులు వేముల రాములు,కార్యదర్శి భీం భాస్కర్,పులింగ వెంకటేష్, శ్రీనివాస్,దాసరి అంజి కిన్నరి కిష్టయ్య,పడగల అశోక్,యాసిన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ ప్రారంభమయ్యేనా?

**- రైతులకు చెల్లించిన పరిహారం ఎంత?**
**- కంపెనీలకు విక్రయించిన ధరలు ఎంతో బహిరంగంగా తెలపాలని డిమాండ్**




ఫార్మాసిటీ కోసం ఏర్పాటు చేసిన సూచిక బోర్డు

**యాచారం, నవంబర్ 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మాసిటీ భూసేకరణ పూర్తి అయినా నిర్మాణ పనులు ప్రారంభోత్సవం కాకపోవడాన్ని అందరూ సందేహానికి గురవుతున్నారు. ఫార్మాసిటీ కోసం 1993 ఎకరాల భూమి సేకరణ చేపట్టగా ఎన్నో అవాంతరాల మధ్య భూసేకరణ పూర్తి చేసుకున్నా పనులు జరగకపోవడంతో అందరిలో భూ విక్రయాల కారం మాత్రమే జరిగిందని, అసలు కంపెనీ రాబోతుందో లేదో అనే సందేహంలో ప్రజలు ఉన్నారు. సీనియర్ నాయకులు, విజ్ఞానవేత్తలు, పర్యావరణ వేత్తలు కూడా చెబుతూ ఉన్నారు. ఇక్కడ అసలు ఫార్మాసిటీకి అనువైన చోటు కాదని సముద్ర తీరాల దగ్గర ఉండాల్సిందని, ఇక్కడ ఉండడం చాలా భాదాకరమంటున్నారు. హైద్రాబాద్ మహానగరం ప్రపంచంలోనే గొప్ప నగరమని, ఆ నగరానికి ఫార్మాసిటీతో హాని పొంచి ఉంటుందన్న విషయాన్ని అందరూ గుర్తించాలని పర్యావరణవేత్తలు భావిస్తున్నారు. ఇక్కడ ఫార్మాసిటీ ఏర్పాటు అయితే మాత్రం చుట్టూ 100 కిలోమీటర్ల వరకు పర్యావరణ కాలుష్యం తీవ్రత ఉంటుందని అంటున్నారు. ప్రపంచ దేశాలు వద్దన్న ఫార్మాసిటీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం కెసిఆర్ స్వార్ధ ప్రయోజనం కోసమని అంటున్నారు. కెసిఆర్, కెటిఆర్‌లు భూ వ్యాపారం చేస్తున్నారే తప్ప ఫార్మాసిటీ లేదని మరికొందరు ఆరోపిస్తున్నారు. రైతుల నుండి అతి సాధారణంగా తక్కువ ధరలకు భూములను సేకరించి కోట్లలో భూములను విక్రయించడం ఎంత వరకు సమంజసమని పలువురు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూ సేకరణ సమయంలో సంబంధిత గ్రామాల ప్రజా ప్రతినిధులు కొందరు దళారులు ఎంతో మంది కోట్ల రూపాయల్లో డబ్బులు దండుకున్న విషయాన్ని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఫార్మాసిటీలో భూమిని కోల్పోయిన రైతులు తమ ఇతర ప్రాంతాల్లో భూమి కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్న చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిని కోల్పోయిన రైతులకు అసైన్డ్ భూమికి రూ. 8 లక్షలు, పట్టా భూమికి రూ. 16 లక్షలు చెల్లించారు. భూమిని కోల్పోయిన రైతులు వేరే చోట భూమిని కొనుగోలు చేద్దామనుకుంటే రూ.8 లక్షలకు ఎక్కడా భూమి దొరకడం లేదని, చేసిన అప్పులు తీర్చుకోవడానికే సరిపోయిందని, తాము ఎంతో నష్టపోయామని రైతులు భాదపడుతున్నారు. సాక్షాత్తు కెటిఆర్ నల్లగొండ బహిరంగ సభలో ఫార్మాసిటీ రైతులకు ఎకరాకు రూ. 35 లక్షలు పరిహారం చెల్లించామని పేర్కొన్నారని, ఇక్కడ మాత్రం రైతులకు చెల్లించింది చాలా తక్కువగా ఉందంటున్నారు. అసైన్డ్ భూమికి రూ.8 లక్షలు, పట్టా భూమికి రూ. 16 లక్షలు మాత్రమే చెల్లించారని, ఏ ఒక్క రైతుకు కూడా రూ. 35 లక్షలు పరిహారం చెల్లించారనడం ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఫార్మాసిటీ కోసం కేవలం చిన్న పరిశ్రమల వరకే పరిమితులు అనుమతులు ఉన్నాయని నేడు పెద్ద ఫార్మాసిటీ కోసం అనుమతులు ఇవ్వలేదన్న విషయాన్ని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం నుండి వచ్చిన మత్తులో మందు బిల్లల తయారీ కోసం మాత్రమే అయితే వీళ్ల చెప్పేది పెద్ద ఎత్తున ఉందని బిజెపి నాయకులు ఆరోపణలో వ్యక్తం చేస్తున్నారు. కేవలం భూ వ్యాపారం జరిగిందని, అసలు ఫార్మాసిటీ రాదన్న విషయాన్ని పలువురు సీనియర్లు, మాజీ ఎమ్మెల్యేలు, స్థానికులు తేల్చి చెబుతున్నారు. రియల్ వ్యాపారం కోసమే రాష్ట్ర ప్రభుత్వంతో కొంత మంది ఫార్మాసిటీ ప్రారంభోత్సవం అని ప్రకటన చేయిస్తున్నారే తప్ప అందులో వాస్తవం లేదని కొందరు భావిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఇక్కడ వ్యవసాయానికి అనువైన స్థలం హైద్రాబాద్ మహా నగరానికి దగ్గరగా ఉన్నందున ఈ ఫారా ్మసిటీ రద్దు చేసి ఏదైనా కాలుష్య రహిత ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని, ఉపాధి కల్పించాలని స్థానిక యువత, నాయకులు, ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### తెలంగాణలో అధికారమే లక్ష్యంగా

# బిజెపి కసరత్తులు..?

**- బిజెపి శిక్షణా శిబిరం ప్రారంభం.. పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి**
**- రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి తరుణ్‌చుగ్, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రముఖులు**

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), నవంబరు 20, ప్రభాతవార్త** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బిజెపి కసరత్తులు చేపట్టిందని చెప్పవచ్చు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి శ్రేణులకు శిక్షణా శిబిరం ఏర్పాటు చేసినట్లు స్పష్టం అవుతుంది. తెలంగాణ రాష్ట్ర బిజెపి శిక్షణా శిబిరం ఆదివారం ప్రారంభమైంది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సమీపంలోని లియోనియా రిసార్టులో మూడు రోజుల పాటు జరిగే బిజెపి రాష్ట్ర శిక్షణా శిబిరం ఆరంభమైంది. ఈ శిక్షణా శిబిరాన్ని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. దీనిలో ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తో పాటు పలువురు జాతీయ నాయకులు, రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రముఖులు ఈ ప్రశిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. అయితే భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బిజెపి రాష్ట్ర స్థాయిలో శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. రెండు రోజుల పాటు పార్టీ శ్రేణులకు శిక్షణా శిబిరం, మరో రోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్, బిజెపి జాతీయ నాయకులు శివప్రకాశ్, సునీల్‌బన్సల్, అరవిందమీనన్‌లు పలు అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిసింది. తాజా రాజకీయ పరిస్థితితులపై, సమకాలీన అంశాలపై ఈ శిక్షణ శిబిరంలో అవగాహన కల్పించనున్నట్లు సమాచారం. అయితే వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి మూడవ సారి కూడ అధికారం చేపట్టనుందని, తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి అధికారం చేపట్టటం ఖాయమని, తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, శక్తివంతమైన పార్టీ బిజెపి అని, సిద్దాంతాలను నమ్ముకుని పార్టీ నాయకత్వం ముందుకు వెళుతుందని శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌లు పేర్కొనటం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు, అవినీతి పాలనకు చరమగీతం పాడటానికి ప్రత్యామ్నాయంగ బిజెపి ముందుకు వెళుతుందని, ఉన్నతాధికారులు, ప్రముఖులు, యువత కూడ బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బిజెపి ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనతో ప్రజల్లో అభద్రత భావం ఏర్పడిందని, టిఆర్ఎస్ పాలన పట్ల విసుగుచెందారని, టిఆర్ఎస్ కుట్రలను, కుతంత్రాలను తిప్పికొట్టే దిశలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులకు వారు పిలుపు నివ్వటం ప్రాధాన్యతను సంతరించుకుంది.



శామీర్‌పేట సమీపంలోని లియోనియాలో ప్రారంభమైన రాష్ట్ర బిజెపి శిక్షణా శిబిరం

మునుగోడులో నైతిక విజయం బిజెపిదేనని, గెలిచి ఓడా మని, నిరుత్సాహపడాల్సిన పనిలేదని, అధికార పార్టీ చెదిరింపులకు భయపడేది లేదని, బిజెపి ప్రజల్లో ఉంటూ తగిన గుణపాఠం చెప్పటం జరుగుతుందన్నారు. వ్యక్తిగతంగ కలక్షలు లేవని కుటుంబ పాలనకు, అవినీతి పాలనకు గుణపాఠం చెప్పటానికి తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌లు పేర్కొనటం జరిగింది. మూడు రోజుల పాటు జరిగే బిజెపి శిక్షణ శిబిరంలో ప్రధానంగ తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రధాన చర్చ, బిజెపి శ్రేణులకు మార్గదర్శనం చేసే అవకాశాలు ఉన్నాయి. నిజామాబాద్ ఎంపి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ వారి దాడులను బిజెపి నాయ కులు ఖండిస్తూ సవాల్‌గ తీసుకుని బిజెపిని మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రంలో అధికారమే దిశగ భవిషత్ ప్రణాళికలకు సిద్దం అవుతున్నట్లు స్పష్టం అవుతుంది.



సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

# గ్రంథాలయాలు కళ్ళలాంటివి

**వికారాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్**

**వికారాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త:** గ్రంథాలయాలు మనిషికి కళ్ళలాంటివని, సామాజిక మాధ్యమాలు కంటి అద్దాల వంటివని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా గ్రంథాలయ ఆవరణలో నిర్వహించిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయాలు భావి భారత పౌరుల ు తీర్చి దిద్దుతాయని, ప్రజలు, విద్యార్థులు గ్రంథాలయాల ు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయకు అధిక ప్రాధాన్యతనిస్తూపాఠకులు కావలసిన పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. సినిమా మాధ్యమాల్లో మంచి చెడు ఉంటాయని, అందులో మంచిని గ్రహించే మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రంథాలయ రూపురేఖలు మారిపోయానని పేర్కొన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ, పాఠకుల అభిప్రాయాలు, అభిరుచుల మేరకు గ్రంథాలయాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రంథాలయాలు సమాజానికి ఉపయోగపడేలా, కనీవినీ ఎరుగని రీతిలో గ్రంథాలయాలు అబివృద్ధి వైపు తీసుకు వెళుతున్నామని తెలిపారు. ఉద్యోగ ఖాళీల భర్తీ నిమిత్తం ఎన్నో నోటిఫికేష్లు జారీ అవుతున్నాయని, వాటిక ుగుణంగా గ్రంథాలయాల్లో పుస్తకాలు అందుబాటులోకి తెస్తున్నామని పేర్కొన్నారు. బీసీ కమిషన్ సభ్యులు శుభప్రదపటేల్ మాట్లాడుతూ, జిల్లా గ్రంథాలయంలో 80 వేల పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల నిర్వహణకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్‌ల జోలికి పోకుండా గ్రంథాలయాల ు సద్విని చేసుకోవాలని సూచించారు. జిల్లాలో డిజిటల్ గ్రంథాలయం కూడా ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తులో గ్రూప్-3, గ్రూప్-4 నోటిఫికేష్లు జారి కాను్న సందర్భంగా శాశ్వత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమని అన్నారు. ఇప్పటికే బీ.సి. స్టడీ సర్కిల్ ద్వారా ఎంతోమంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లా గ్రంథాలయంతో పాటు జిల్లాలో 17 శాఖ గ్రంథాలయాలు 3 గ్రామీణ గ్రంథాలయాలు కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు. జిల్లాలో కొన్ని గ్రంథాలయాలు దీన స్థితిలో ఉన్నాయని వాటిని బాగు చేసినట్లయితే పాఠకులకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల ు మెరుగుపరుచుకుని సద్వినియోగం చేసుకునేందుకు ఇప్పుడు చెల్లిస్తున్న 8 శాతం శిస్తును 10 శాతానికి పెంచాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, డీఈఓ రేణుకాదేవి, గ్రంథాలయ పాలకమండలి సభ్యులు బి.యాదయ్య గౌడ్, దోమ ఎంపీపీ అనసూయ, గ్రంథాలయ కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ముఖ్యతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# ఈతకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు మృతి

**నానాజీపూర్‌లో తీవ్ర విషాదం**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 20, (ప్రభాతవార్త)** : రాష్ట్ర రాజదాని శివారు ప్రాంతమైన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పరిధిలోని నానాజీపూర్ గ్రామ శివారులో ఉన్నా కత్వాలో ఈత కోసం వెళ్లిన ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మండల పరిధిలోని నానాజీపూర్ గ్రామానికి చెందిన చాకలి నాగరాజు (44), ఇస్త్రీ షాప్ నడుపుకోని జీవనం సాగిస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి మైలారం రాజు (35) వృత్తి రిత్యా డ్రైవర్. వీళ్లిద్దరు కలిసి సరదా కోసం గ్రామ శివారులోని కత్వా(వాగు)లో ఈత కోసం వెళ్లారు. ఇద్దరిలో ముందుగా ఒక వ్యక్తి ఈత కోసం నీటిలోకి వెళ్లాడు. నీటిలోకి వెళ్లిన వ్యక్తి పైకి రాకపోవడంతో రెండో వ్యక్తి కూడ నీటిలోకి దిగాడు. వీళ్లిద్దరూ కూడా ఊపిరాడక మరణించారు. కత్వ వాగుకు సందర్శనకు వచ్చిన వ్యక్తులు గమనించి గ్రామ పెద్దలకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు నీటిలో మునిగిన ఇద్దరి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**నానాజీపూర్‌లో తీవ్ర విషాదం**

నానాజీపూర్ గ్రామానికి చెందిన చాకలి నాగరాజు, మైలారం రాజు ఈతకు వెళ్లి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వాగులో ఇద్దరు వ్యక్తులు కూడా ఊపిరాడక నీటిలో మునిగి మరణించిన సంఘటన స్థానికంగా ఇరు కుటుంబాలు దుఖ: సాగరంలో మునిగిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్థులను తదితరులను కంటతడి పెట్టించింది. మృతుల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.



నాగరాజు, రాజు మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## రైతులను రారాజులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్, నవంబరు 20, ప్రభాతవార్త:** రైతులను రారాజులుగా చేయడమే సిఎం కేసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలంలోని మన్‌సాన్‌పల్లి, మంబాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని అన్నారు. రైతుల పెన్నిదిగా వారి సంక్షేమం కోసం రైతు బందు, రైతు భీమా తదితర పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. తెలంగాణ ప్రాంతం గతంలో ఎక్కడ చూసిన సాగు నీరులేక కరువు,కాటకాలతో ఉండేదని, ప్రస్తుతం ఎక్కడ చూసిన పుష్కలమైన నీటితో సస్యశ్యామలంగా ఉందంటే అట్టి ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని అన్నారు. రైతులు సంతోషంగా ఉండాలని వారిని కన్న బిడ్డల వలే సిఎం కేసిఆర్ కాపాడుతున్నారని,అందుకు రైతుల ఆశీర్వాదం కూడా టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉండాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపిపి టి.అనురాధరమేష్, యాలాల్ యంపిపి బాలేశ్వర్‌గుప్తా, మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్,యంపిటిసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, మార్కెట్‌కమిటి చైర్మెన్ ఉప్పరి మహేందర్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు రుక్కిబాయి, ఆర్.శ్రావన్,చంద్రప్ప, పాండు, నాయకులు రుక్మాపూర్ రమేష్, మారెపల్లి వెంకట్‌రెడ్డి, అక్బర్ బాబా, రవి నాయక్, ఏపిఎం బాలయ్య, సీసీ సయీద్, మన్‌సాన్‌పల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలు సివిలి బాయి, కార్యదర్శి గోమ్లి బాయి, మాజీ సర్పంచ్ లక్ష్మన్ నాయక్, యువనా యకులు ఇబ్రాహీం, భరత్ తేజారెడ్డి,డిసిఎంఎస్ మేనేజర్ శ్యాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శోటోకాన్ జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీలు

### -విజేతలకు ధృవపత్రాలు అందజేత




ధృవపత్రాలు అందజేస్తున్న పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రెడ్డియానాయక్

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త:** పట్టుదలతో కరాటేలో రాణిస్తే అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజీగూడలోని శివాస్ ఫంక్షన్‌హాలులో ఆదివారం 36వ శోటోకాన్ జాతీయ కరాటే చాంపియన్‌షిప్ 2022 నోటీలు జరిగాయి. మేడ్చల్ జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు గుగులోత్ గోవింద్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల నుంచి దాదాపు 800 మంది పైగా కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నీని ప్రారంభించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా తమ కరాటే ప్రదర్శనను నిర్వహించారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా విజేతలకు ఆయన ధృవపత్రాలు, మోడల్స్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, టోర్నీ చీఫ్ జడ్జ్ రాపోలు సుదర్శన్, కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్‌రావు, కోఆప్షన్ సభ్యులు అక్రమ్‌అలీ, మున్సిపల్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ల బాలేశ్, ప్రధానకార్యదర్శి నల్లవెల్లి శేఖర్, మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, నాయకులు బద్దం జగన్మోహన్‌రెడ్డి, నర్రి కాశ య్య, అబ్బవతి నర్సింహ్మా, నానావత్ జితేందర్‌నాయక్, కెఎం.రెడ్డి, అంజాద్‌ఖాన్, రాజేశ్వ ర్‌రెడ్డి, సంతోష్‌నాయక్, మురళీ, శ్రీధర్‌గౌడ్, వినయ్‌రెడ్డి, తిలక్‌నాయక్, ప్రణత్‌రెడ్డి, రాఘవేందర్, లక్ష్మణ్‌యాదవ్, జ్ఞానేశ్వర్, అంజిచారీ, కరాటే మాస్టర్లు, పిల్లలు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన..రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి



మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ పితృమూర్తి స్వర్గీయ సురేశ్‌యాదవ్ దశదినకర్మలో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పాల్గొని నివాళులు అర్పించిన దృశ్యం, పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు

**శామీర్‌పేట, నవంబరు 20,ప్రభాతవార్త**

శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ పితృమూర్తి స్వర్గీయ బి.సురేశ్ యాదవ్ దశదినకర్మ సందర్భంగ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి పాల్గొని నివాళులు అర్పించారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంటలోని వారి నివాసంకు మంత్రి మల్లారెడ్డి విచ్చేసి సురేశ్‌యాదవ్ మృతిపట్ల సంతాపం తెలిసి దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించారు. మంత్రి మల్లారెడ్డితో పాటు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, మున్సిపాల్టీ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పి.వీరారెడ్డి, మాజీ ఎంపిపి చంద్రశేఖర్‌యాదవ్, కౌన్సిలర్ రాజుకుమార్‌యాదవ్, ఎఎంసి చైర్మన్ రవీందర్‌యాదవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాసం ముగింపు పూజలు

**కొడంగల్,నవంబర్ 20ప్రభాతవార్త**

కార్తిక మాసం ముగింపు వేడుకలు ఘనంగా ముగిశాయి.కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐనాన్‌పల్లి గ్రామంలో కార్తిక మాసం ముగింపును పురస్కరించుకొని గ్రామంలోని అంజనేయ దేవాలయంలో శనివారం అభిషేక పూజలతో పాటు తెల్లవార్లు గ్రామస్థులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం అంజనేయస్వామి విగ్రహాని ్న పల్లకిలో ప్రతిష్టించి గ్రామంలో ఊరేగింపు చేపట్టారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో భజనలు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.గ్రామానికి బంధువులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలిరావడంతో జనంతో కిక్కిరిసింది.ఈ సందర్బంగా గ్రామస్థులు యాదిరెడ్డి,లక్ష్మారెడ్డి,నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చిన్న వెంకటయ్య,బల్వంత్‌రెడ్డి,జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కార్తిక మాసం ప్రత్యేక పూజలు :** కార్తిక మాసం ముగింపును పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పవిత్ర మాసంగా కొలిచే కార్తిక మాసంలో ఇష్టదైవమైన శివలింగానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడే వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బైకు

## ఎదురెదురుగా రెండు బైకులు ఢీ
### ఓ వ్యక్తి మృతి, ముగ్గురికి గాయాలు

**తాండూరు, నవంబరు 20, ప్రభాతవార్త :** అతివేగంతో ఎదరెదురుగా వచ్చిన రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఇందకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు మున్సిపల్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన రాజు(34) పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకులో అటెండర్‌గా పనిచేస్తుంటాడు. రాజు తన కుమారుడితో కలిసి ఆదివారం ఉదయం ఎన్టీఆర్ కాలనీ నుండి బైకుపై తాండూరు పట్టణం వైపు వస్తున్నాడు. అయితే, పెద్దెముల్ మండలం గొట్లపల్లికి చెందిన తండ్రీ కొడుకులు తాండూరు పట్టణం నుండి అంతారం వైపు వెళ్తుండగా.. మార్గమద్యంలోని టీఆర్సీ వద్దకు రాగానే అతివేగంతో ఉన్న రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు బైకులు బలంగా ఢీకొట్టుడంతో రెండు బైకులపై ఉన్న తండ్రి కొడుకులకు తీవ్రగాయాలయ్యాయి. ఈ క్రమంలో రాజు తలకు, కాలుకు బలమైన గాయాలు కావడంతో పరిస్థితి విషమించింది. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమద్యంలో రాజు మృతి చెందినట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు.

## అమీర్‌పేట శ్రీ వెంకటేశ్వర ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 20, (ప్రభాతవార్త) :** మహేశ్వరం మండలం అమీర్‌పేట గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ పద్మవతి బోదసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 14 వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడానికి అధికార టీఆర్ఎస్‌తో పాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు మాజీ శాసన సభ్యులు ఆయా పార్టీల జిల్లా అధ్యక్షులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శాసన సభ్యురాలు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు, పాలక వర్గం సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు వర్కల యాదగిరిగౌడ్, పాండుయాదవ్, సాయప్పమండల టీఆర్ఎస్ నాయకులు అంబయ్యయాదవ్, అంజయ్యయాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన ఎడ్ల సంతోషకు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.శౌకత్‌మియా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. కొండాపూర్‌కు చెందిన ఎడ్ల కొండల్‌రెడ్డి భార్య సంతోష అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఆసుపత్రి బిల్లు అధికం కావడంతో ఆమె మంత్రి మల్లారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకుంది. ఈమేరకు సీఎం ఆర్ఎఫ్ నుంచి రూ.45,000లు మంజూరు కావడంతో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు శౌకత్‌మియా లబ్దిదారు సంతో ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వత్రాలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 20, ప్రభాతవార్త:** కార్తీకమాసం సందర్భంగా ఆదివారం సంగారెడ్డిలోని శ్రీవాసవీ మాహాసంస్థాన్, శ్రీవాసవీ కన్యాకపరమేశ్వరి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణస్వామి వత్రాలు ఘనంగా జరిగాయి. సంగారెడ్డి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి 165 జంటలు వత్రం పూర్తిచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా నిర్మలజగ్గారెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఇంతమంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీవాసవి మహాసంస్థాన్ అధ్యక్షులు తోపాజి కిషన్, ఉపాధ్యక్షులు ఎం రాధకిషన్, కార్యదర్శి రాజు, కోశాధికారి జె మల్లేశం, పట్టణ అధ్యక్షులు పి కృష్ణమూర్తి, కార్యదర్శి కె విద్యాసాగర్, టి ప్రకాష్, జె బుచ్చిలింగం, జె లక్షణ్, దయకార్, శ్రీధర్, ఎం భాస్కర్ పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**పాపన్నపేట, నవంబరు 20, ప్రభాతవార్త:** మనస్థాపంతో పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలోని మిన్‌పూర్‌లో జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన భూమమ్మొల్ల ప్రశాంత్(20) ఈ నెల18వ తేదీన వరుసకు చిన్నాన్న అయిన సంగ్రామ్ ఇంటికి తాళం వేసుకుని ఓ శుభకార్యాలయానికి వెళ్లాడు. 18న రాత్రికి ప్రశాంత్ సంగ్రామ్ ఇంటికి వేసిన తాళం పగులగొట్టి ఇంట్లోకి వెళ్లాడు. తాళం పగలకొట్టిన శబ్దానికి పక్కవారు మేల్కొని ప్రశాంత్‌ను తాళం ఎందుకు పలగకొట్టావని ప్రశ్నించారు. శనివారం ఉదయం ప్రశాంత్ ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. కుటుంబీకులు విషయాన్ని గమనించి ప్రశాంత్‌ను చికిత్స కోసం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్సకోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**పాపన్నపేట, నవంబరు 20, ప్రభాతవార్త:** పురుగల మందు తాగిన యువకుడు చికిత్స అందుకుంటూ మృత్యువాత పడ్డ సంఘటన వివరాలు ఎస్ఐ విజయ్‌కుమార్ వివరించారు. చిన్న శంకరం పేట మండలం చందంపేట గ్రామానికి చెందిన ఉప్పలవు శ్రీకాంత్ (21) తోర్నాల బిసి వసతి గృహంలో ఉంటూ సిద్దిపేట డిగ్రి కళాశాలలో మొదటి సంవత్సరంలో విద్యను అందుకుంటున్నాడు. వసతి గృహంలో ఇండటం ఇష్టం లేదని తరుచూ కుటుంబ సభ్యులకు చెబుబుతూ ఉంటే తండ్రి వద్దని నివారిస్తూ నచ్చచెప్పేవాడన్నారు. శుక్రవారం సాయంత్రం ఏడుపాయలకు చేరుకుని ఆలయ పరిసరాల్లో పురుగుల మందు తాగాడు. కడుపులో మంటలు పుడుతుండటంతో శ్రీకాంత్ స్వయంగా మెదక్ ఏరియా ఆసుపత్రికి చేరుకుని విషయం ఆస్పత్రి వర్గాలకు తెలిపారు. ఆస్పత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు.

# దేశానికి బిజెపి ఒక శాపం !

- వేట కుక్కల కుట్రలు సాగవు
- ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయను
- తాండూరు ప్రాంత అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి


ర్యాలీలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు

**తాండూరు, నవంబరు 20, ప్రభాతవార్త :** మన దేశాని బిజెపి ఒక శాపంగా మారిందని దేశాన్ని నాశనం పట్టిస్తుందని తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. బిజేపీ వేట కుక్కల ఆటలు తెలంగాణలో సాగవన్నారు. దేశవ్యాప్తంగా సంచలం రేపిన ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాన్ని తిప్పికొట్టి బిజెపీకి చుక్కలు చూపించిన అనంతరం మొదటి సారి తాండూరుకు వచ్చిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి ఆదివారం తాండూరులో నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని విలియమూన్ చౌరస్తావద్ద ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. విలియమూన్ చౌరస్తా నుండి పట్టణ పురవీదుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని భద్రేశ్వర చౌక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. బిజెపి నేతలు పెద్ద దొంగలని అభివర్ణించారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులు సర్వమతాల కొవెల తెలంగాణ అని, అందరూ కలిసి జీవించే తెలంగాణలో మతాల మద్య చిచ్చు పెట్టి ఓట్ల కోసం కోట్లు పెట్టి రాజకీయం చేయాలని బిజేపీ ప్రయత్నిస్తుందని అన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాలతో సాధించుకొని మహోన్నత చరిత్ర కలిగిన తెలంగాణ ప్రజల ముందు బిజెపి వేటకుక్కలు ఆటలు సాగవని నిరూపించడం జరిగిందని తెలిపారు. వెలకట్టలేని తెలంగాణ ఆత్మగౌరవాన్ని కోట్ల కట్టలతో కొనాలని చూశారని అన్నారు. చివరకు చంచల్‌గూడా జైల్లో చిప్పకూడు తింటున్నారన్నారు. బిజేపీ దేశానికి ఒక శాపం ఆ శాపాన్ని తెలంగాణకు తగలకుండా చూసుకోవాల్సి బాధ్యత తెలంగాణ పౌరులమైన మనపై ఉందని అన్నారు. మీరంతా ఓటు వేసి ఆశ్వీర్వదిస్తే ఎమ్మెల్యే అయ్యాయని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తాండూరు రూపురేఖలు మారుస్తానని తాండూరు ప్రజలకు మాటిచ్చాచని, మాటకు కట్టిబడి ఉన్నానని అన్నారు. తాండూరు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, తాండూరు ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తుందని, పరిపాలనను ప్రజల దగ్గరికి తెచ్చి పెట్టానని అన్నారు. మీ అందరి ఆశీర్వాదం ఉంటే బిజేపీ, కాంగ్రెస్ అభివృద్ధి వ్యతిరేక కుట్ర దారులు ఎవరైనా నా కాలి దుమ్మును కూడాతాకలేరన్నారు. రూ.100కోట్లుకు రోహిత్‌రెడ్డి అమ్ముడు పోయిడని, ఇక రోహిత్‌రెడ్డి పని అయిపోయిందని కొందమంది ఆనందపడ్డారని,సంతోషపడి సంబరాలు చేసుకున్నారని, ఈర్షతో, కక్షతో, కుట్రతో వాళ్ల పైశాచికానందం పట్టుమని పది నిమిషాలు కూడాలేదన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ పతాక ఎగురవేసే అదృష్టం నాకు దక్కినందుకు నా జన్మ ధన్యమైందని అన్నారు. పోరాటాల సారథి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ శతాబ్దాల ముందు చూపు కలిగిన గొప్ప ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ అభవృద్దిని ఎవరు అడ్డుకోలేరన్నారు. చివరి రక్తకుబొట్టు వరకు తాండూరుప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తాని తెలిపారు. త్వరలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, మున్సిపాల్టీలోని అన్ని వార్డులకు ప్రత్యేకం నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రతి గ్రామానికి రూ.50లక్షలు, మున్సిపాల్టీలోని ప్రతి వార్డుకు రూ.1కోట్టి చొప్పున నిధులు తీసుకువచ్చి తాండూరును ఆదర్శంగా తీర్చుదిద్దుతానని తెలిపారు. అంతేకాకుండా గతంలో ఎన్నడు లేని విధంగా కోట్‌పల్లి, జుంటుపల్లి, శివసాగర్ ప్రాజెక్టులతో పాటు చిన్న చిన్న చెరువుల అధునీకరనకు పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. తాండూరు ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడు ఉండాలని, సదా మీ సేవలో ఉండే విధంగా ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీశైల్‌రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్, పట్టణ అధ్యక్షులు అప్పు(నయ్యూం), నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారి బంటారం సుధాకర్, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్, వివిద మండలాల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించడమే లక్ష్యం

### సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి


ఎర్రోనికోటాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంబీస్తున్న ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**చేవెళ్ల, నవంబర్ 20, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే ముడిమ్యాల సహకార సంఘం లక్ష్యమని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్లారెడ్డిగూడ అనుబంద గ్రామమైన ఎర్రోనికోటాల గ్రామంలో ముడిమ్యాల సహకార సంఘం అద్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంబీంచారు. ఈ సందర్భంగా ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు నిరంతరం మంచినిటిని అందించడం కోసం సహకార సంఘం నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ముడిమ్యాల సహకార సంఘం అద్వర్యంలో రైతులకు సేవలు అందించడంతోపాటు ప్రజలకు అవసరమైన నీటిని కూడ అందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ప్రతి ఒక్కరు ఫిల్టర్ వాటర్ తాగాలని, వాటర్ తాగడం మూలంగా ప్రతి ఒక్కరు అరోగ్యంగా ఉంటారన్నారు. భూగర్బ జలాలు కలుషితం కావడంతోఫ్లోరైడ్ వ్యాదుల భారిన పడుతున్నారని, ఎర్రోని కోటాల గ్రామంలోఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉన్నందుకు గ్రామ ప్రజలకు నీటిని అందించాలని వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాటర్ ఫిల్టర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి గూడ సర్పంచ్ మోహన్‌రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ బల్వంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్, డైరెక్టర్‌లు పడాల రాములు, బాలమ్మ, అరుణమ్మ, రాఘవరెడ్డి, రమణి, ఉపేందర్‌సింగ్, మాధవరెడ్డి, లక్ష్మయ్య, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నరేందర్, సిఇఒ భరత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధికి భారీగా తరలివచ్చిన భక్తులు

**కొమురవెల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త :**

ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి అల యానికి ఆదివారం కార్తీక మాసంతో భారీగా తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి వచ్చిన వికలాంగులు, వృద్దులు పలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అదివారంతో పాటు కార్తీక మాసం కావడంతో భక్తులు పిల్లా పాపలతో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామి వారికి అభిషేకం, నిత్య కళ్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తి శ్రద్దలతో బోనం సమర్పించారు. రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. భక్తులు రద్దీని దృష్టిలో పెట్టుకొని అలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

## 27న పద్మశాలి సంఘం ఎన్నికలు
### జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సతీష్

**సిద్దిపేట రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త :**

సిద్దిపేట పట్టణంలో పద్మశాలి భవనంలో ఆదివారం జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ శాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ జిల్లా పద్మశాలి సంఘం కాలపరిమితి ముగిసినందున తక్షణమే ఎన్ని కలు నిర్వహించాలని ఎన్నికల అధికారిగా విశ్రాంత ప్రిన్సిపల్ దూడం అగయ్యను నియమించడం జరిగిందన్నారు. ఈనెల 27న ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత నాలుగు సంవత్సరాలు జిల్లా వ్యాప్తంగా హుస్నాబాద్, గజ్వేల్, చేర్యాల, దుబ్బాక,సిద్దిపేట పట్టణం. బెజ్జంకి మండలలోని పద్మశాలీల ఏకతాటిపైకి తెచ్చి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో పేద పద్మశాలీలకు, చేనేత కార్మికులకు చేయూత అందించినట్లు తెలిపారు. సిద్దిపేట పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అవిష్కరించుకోవడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పద్మశాలీల సంక్షేమానికి సంఘం నిరంతరం కృషి చేసిందన్నారు. పేద పద్మశాలి అడపిల్లల పెళ్లిళ్లకు పుస్తెలు, మెట్టెలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు గుండు భూపేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి) బూర మల్లేశం, దయా సాగర్, వంగరి శ్రీశైలం, కాముని రాజేశం, చేర్యాల వెంకన్న పాల్గొన్నారు.

## 'దళితబంధు'ను స్వాగతిస్తున్నాం
### ఎమ్మార్పీఎస్, టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్

**కొల్చారం, నవంబర్ 20, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రవేశపెట్టిన దళితబంధును, ఎస్సీ పేదలందరికీ అందిస్తున్న దళిత బంధును సాగతిస్తున్నాం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మేము హర్షం వ్యక్తం చేస్తున్నాం, మూడు రోజుల నాడు తెలంగాణ హైకోర్టు మంచి తీర్పించింది పేద దళితులకు దళితబందు అందజేయాలి ప్రజాప్రతినిధులు ప్రమేయం లేకుండా, అధికారులకు బాధ్యత అప్పజెప్పడం జరుగుతుంది. ఎస్సీ కార్పొరేషన్ ఈవో జిల్లా కలెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాష్ట్ర వ్యాప్తంగా బాధ్యత రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు స్పందిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులకు దళితబందు వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. కావున దళితబంధు అందజేయాలని ఎమ్మార్పీఎస్, టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు దళితబందు విధంగా, ఇంకా కొత్త పథకాలు ఏర్పాట్లు చేయాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు మెరుగైన వైద్యం విద్య అందజేయాలి, కేంద్ర ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభివృద్ధికై కేటాయించాలని ఎమ్మార్పీఎస్, టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ కోరారు.

## అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు : జడ్‌పిటిసి

**అల్లాదుర్గం, నవంబర్ 20, ప్రభాతవార్త:** పిహెచ్‌సిలో అదనపు గదుల నిర్మాణానికి ప్రభుత్వపరంగా నిధులు మంజూరైట్లు జెడ్పిటీసీ దూదగొండ సౌందర్య తెలిపారు. అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో అదనపు గదుల నిర్మాణంకోసం, ప్రహరీగోడ నిర్మాణంకు 30 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు, అలాగే మండలంలోని గడిపెద్దపూర్ సబ్‌సెంటర్ భవన నిర్మాణంకోసం 20 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు అలాగే అల్లాదుర్గం సబ్‌సెంటర్ భవననిర్మాణంకోసం 20 లక్షల రూపాయలు మంజూరి అయినట్లు ఆమె తెలిపారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, ప్రహరిగోడ నిర్మాణానికి, రెండు సబ్ సెంటర్ల నిర్మాణంకోసం నిధుల మంజురికి సహకరించిన ఆర్థిక వైద్య, ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్ రావు, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు జిల్లా టెలికమ్ అడ్వైజర్ డి కాశీనాథ్‌కు, జెడ్పిటీసీ సౌందర్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెద్దమాసాన్‌పల్లి ప్రభుత్వ భూమి కబ్జా
### భూమి పంపకాల్లో రేషన్ డీలర్, భర్త మరో ఇద్దరు వ్యక్తుల ఘర్షణ
### చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

**తొగుట, నవంబర్ 20, ప్రభాతవార్త :** కంచే చేను మేస్తే కాసేవరెవరు అన్నట్లు.. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న సంఘటన మండలంలోని పెద్దమాసాన్‌పల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 1లో ప్రభుత్వ భూమి ఉండగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి అందులో డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించారు. అందులోనే ఓవర్ హెడ్ ట్యాంక్ కూడా నిర్మించారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు పూర్తయిన తర్వాత కొంత స్థలం మిగులుగా ఉండడంతో అందులో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడానికి రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సోని భర్త బోయిని రాములు అ భూమిని కబ్జా చేశారు. ట్రాక్టర్‌తో చదును చేసి నిర్మాణం కోసం రాయి కూడా తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఈ భూమి నాది అని అదే గ్రామానికి చెందిన చాకలి రాజయ్య, చాకలి సత్తయ్య అదివారం బోయిని రాములతో గొడవ పడ్డారు. దీంతో పలువురు పెద్దలు జోక్యం చేసుకొని క్రీడా ప్రాంగణం కోసం ఏర్పాటు చేసిన భూమిని కబ్జా చేసి పంచుకుంటుండగా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిన డీలర్ అనధికారికంగా డబుల్ బెడ్ రూం కాలనీలో ఒక రూమ్ కబ్జా చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమిని ఫలహారంగా పంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాం డ్ చేస్తున్నారు. ఈ విషయమై తహశీల్దార్ జహీర్‌ను వివరణ కోరగా ప్రభుత్వ భూమిని ప ంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## టిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా క్రాంతికుమార్

**హుస్నాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీ హుస్నా బాద్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షునిగా కామిరెడ్డి క్రాంతి కుమార్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు హుస్నాబాద్ నియోజకవర్గ విద్యార్థి,యూత్, సోషల్ మీడియా విభాగాల కోఆర్డినేటర్ సూరంపల్లి పర్షరాములు తెలిపారు. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ పార్టీలో యువతను బలోపేతం చేయడంతో పాటు వారిని ప్రోత్సహిస్తూ పార్టీకి,ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలిసేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన క్రాంతికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను అధ్యక్షునిగా నియమించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు ఇచ్చిన బాద్యతలను సక్రమంగా నిర వ్వహిస్తూ పార్టీ ప్రతిష్టతను కాపాడుతానన్నారు.

## చెత్త కుప్పలో వీల్ చేర్

**మెదక్, నవంబర్ 20, ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేట మండల ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలలో ఉన్న గృహ నిర్మాణ సంస్థ భవనంలో వీల్‌చేర్‌ను చెత్త కుప్పటలో వృధా గా పడవేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వృద్దుల కొరకు అధికా రులు వీల్ చేర్‌ను అందుబాటులో ఉంచాలి. కానీ కొత్త వీల్‌చేర్‌ను నిరు పయోగంగా వృదాగా పడవేశారు. ఈ వీల్ చేర్‌ను ప్రభుత్వ కార్యాల యాలలో వినియోగించుకోకున్నా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అందిస్తే రోగులకు ఎంతో ఉపయోగపడుతుంది. భవనానికి ప్రక్కనే మహిళా సమాఖ్య కార్యాలయం భవనఉన్నా అక్కడి అధికారులు పట్టించుకోవడం విశేషం.

### అందుబాటులోకి తెస్తాం... ఎంపీడీవో గణేష్‌రెడ్డి

గతంలో ఉన్న ఇందిరా గాంధి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది ఇతర శాఖలకు వెళ్లిపోవడంతో ఆ భవనం వృదాగా ఉంది. అందులో వృదాగా వీల్ చేర్ ఉన్న సంగతి దృష్టికి రాలేదని, వీల్ చేర్‌ను పరిశిలించి అందుబాటులోకి తెస్తాం అని అన్నారు.


చిన్నశంకరం పేటలో గృహనిర్మాణ సంస్థ భవనంలో చెత్తకుప్పలో వీల్‌చేర్

## నేడు రోడ్డు నిర్మాణానికి మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన

**ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం నారపల్లి నుంచి ఎదులాబాద్ వరకు చేపట్టనున్న ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేస్తారని ఘట్‌కేసర్ ఎంపిడిఓ వై.అరుణ తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చౌదరిగూడలో మంత్రి సమావేశం నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు. రూ.15 కోట్ల నిధులతో నారపల్లిలో జాతీయరహదారి నుంచి చౌదరిగూడ, కొర్రెముల మీదుగా ఎదులాబాద్ గ్రామం వరకు ఈరోడ్డును అభివృద్ధి చేసేందుకు మంత్రి భూమి పూజ నిర్వహిస్తారని తెలిపారు.

## మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక

**కొందుర్గు, నవంబర్ 20, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలో మండల మాలమహానాడు నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా వనంపల్లి అంజయ్యను, యూత్ అధ్యక్షుడిగా ఆశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ... మాలల అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాల, షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్, నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు కబ్బరి మల్లేష్, షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు శ్రీను, ఫరూక్‌నగర్ అధ్యక్షుడు శేఖర్, జగదీశ్వర్, చేర్కుపల్లి శ్రీకాంత్, పోతురాజు మధు, బ్యాగారి రవి, బ్యాగరి శివ తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి దారిచూపే మేధావులు ఉపాధ్యాయులు

**గజ్వేల్, నవంబరు 20 ప్రభాతవార్త :**

సమాజాన్ని మంచి దారిలో నడిపించే మేధావులు ఉపాధ్యాయులు అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆదివారం గజ్వేల్‌లోని మహతి ఆడిటోరియంలో జరిగిన పీఆర్టియూ రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. పిఆర్టియూ సంఘ గౌర వాన్ని పెంచే విధంగా సిఎం కేసిఆర్ వ్యవహరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సమాజంలో ఆబద్దా లను వ్యాప్తింప చేసే వాళ్ల సంఖ్య పెరిగిపోతుందని, తేడా తెలవాలంటే ప్రతి అంశంపై సమాజంలో చర్చ జరగాలని అన్నారు.జరుగుతున్న అభివృద్దిని ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే నిజాలు మన కళ్లముందే ఉంటాయని, ప్రతి రంగంలో అభివృద్ధి దేశానికే ఆద ర్శంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. విద్యను పట్టించుకోవట్లేదని కొంతమంది కోహన మేదావులు అబద్దపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో వైద్య, విద్య కోర్సులు ఉంటాయని, డాక్టర్లు, నర్సులు, బిఫార్మసీ, ఎం ఫార్మసీ, దంత వైద్యము కోర్సులు ఇలా అనేక కోర్సుల్లో విద్యని అందించాలని ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలి పారు. నాడు ఎంబిబిఎస్ సీట్లు 850 ఉండగా, ఇప్పుడు 2950కి చేరుకున్నట్లు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ కాకుండా మూడు మెడికల్ కాలేజ్‌తో తెలంగాణ వివక్ష గురైందని, ప్రస్తుతం జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఇప్పటి వరకు 12 మెడికల్ కాలేజ్‌లు ప్రారంభించి రాష్ట్రం లో 17కు చేరిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క సంవత్సరంలోనే 8 మెడికల్ కాలేజీలు ప్రారం భించుకున్నట్లు గుర్తుచేశారు.గతంలో రెసిడెన్షియల్ స్కూల్ సంఖ్య 295 ఉండగా, ప్రస్తుతం 920కు చేరుకుందని తెలిపారు. మనఊరు మనబడిలో పాఠ శాలలను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమన్నారు.తెలంగాణలో ఊహించ లేనంత అభివృద్ధి చెంది భూమికి బరువైనంత పంట పండుతుంటే ఎకరానికి కూడ కాలేశ్వరం నీళ్ల ఇవ్వలేదని ప్రతి పక్షాలు చేస్తున్న విమర్శులు అర్థం లేనివని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొంత ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సిఎం కేసిఆర్ అందర్నీ కడుపులో పెట్టుకుని కాపాడుకునే నాయకుడని అన్నారు.టీచర్ల రిక్రూట్మెంట్‌పై సిఎం కేసిఆర్ సానుకూలంగా ఉన్నారని, ఉద్యోగుల విషంలో ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్దంగ ఉందని పేర్కొన్నారు.త్వరలో హెల్త్ కార్డు విషయంలో నిర్ణయం తీసుకుంటామని, ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుండి సంఘ పార్టీలకు గౌరవం ఇస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రఘోత్తంరెడ్డి, డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.సంఘ రాష్ట్ర బాధ్యులు శ్రీపాల్‌రెడ్డి, కమలాకర్ రావు, జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, మండల పిఆర్టియూ అధ్యక్షులు వేమారెడ్డి పాల్గొన్నారు.

## రూ. 20 లక్షలతో తాళ్లపల్లిలో అభివృద్ధి పనులు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో రూ.20లక్షలతో వివిధ అభివృద్ధిపనులకు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ శ్రీకారం చుట్టారు. యుడిఎఫ్ ప్రత్యేక నిధులతో గ్రామంలో డ్రైనేజి, సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి పల్లె అభివృద్ధి పనులతో అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాలు గ్రామాల అభివృద్దిని మరిచాయని ఆరోపించారు. టిఆర్ఎస్ హయంలో ప్రతి పల్లెలో రోడ్లు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు లాంటి ఎన్నో అభివృద్ది పనులు చేపట్టినట్లు, ఇండ్లలోని చెత్తను నిత్యం పంచాయితీ వారే తీసుకుపోతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


తాళ్లపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న చింత ప్రభాకర్




న్యూఢిల్లీలో నేషనల్ అవార్డు అందుకుంటున్న స్వరూప

# సేవారత్న నేషనల్ అవార్డు పొందిన ఎఎన్ఎం స్వరూప

### హర్షం వ్యక్తం చేసిన వైద్యసిబ్బంది ప్రజలు

**నందిగామ నవంబర్ 20,ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న గడ్డం స్వరూప 2022 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక సేవారత్న జాతీయ అవార్డును అందుకోవడం పట్ల తోటి ఆసుపత్రి వైద్య సిబ్బంది ,గ్రామస్థులు వైద్యాధికారులు హార్షం వ్యక్తం చేస్తూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.లాక్‌డౌన్,కరోనా విపత్కర సమయంలో ప్రాణాలు లేక చేయకుండా రాత్రిం పగలు సేవలందించి ఎంతోమందికి ప్రాణం పోశారు. ఎఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎంతోమంది అభాగ్యుల ను అప్రమత్తం చేసి కరోనా భూతం అంతమొందించడమలో తమ దైవ శైలిలో ప్రజలకు చెరువై స్వరూప అటుపై ఉన్నతాధికారుల, ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు.మానవసేవయే మాధవసేవగా ఎంచుకొని సమాజసేవలందిస్తున్న ఆమె సేవలను గుర్తించిన బహుజన సాహిత్య, ఆకాడమీ చైర్మన్,జాతీయ అధ్యక్షుడు నల్లారి రాధక్రిష్ణ చేతుల మీదుగా న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా మూడవ కాన్ఫరేన్స్ లో ఈనెల 13న సేవరత్న జాతీయ అవార్డును,ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ కాన్ఫరేన్స్‌లో ఆలిండియాలోని 26 రాష్ట్రాల నుంచి రెండు వేల మంది డేలిగేట్సు హాజరైనట్లు ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్ గౌతమ్ తెలిపారు.ప్రజలకు సేవ చేస్తునే సేవారత్న జాతీయ అవార్డు పొందిన స్వరూప భవిష్యత్తులో మరెన్నో అవార్డులు, ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షింస్తున్నారు.

## శివకేశవులకు ప్రీతకరమైన కార్తీక మాసం

### జోన్న రామకృష్ణ గౌడ్



కార్తీక వనభోజన మహోత్సవంలో పాల్గొన్న సంఘం నాయకులు

**నాగారం నవంబర్20,ప్రభాతవార్త :** శివ కేశవులకు ప్రీతకరమైన కార్తీక మాసంలో వనభోజనాలు ఘనంగా జరుపుకుంటారని నాగారం మున్సిపల్ గౌడ సంఘం అధ్యక్షుడు జోన్న రామకృష్ణ గౌడ్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని శివసాయి గార్డెన్స్‌లో ఆదివారం గౌడ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 9వ.వార్షిక కార్తీక మాస వనభోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ వనభోజన మహోత్సవానికి డాక్టర్ విజయ్ భాస్కర్ గౌడ్,రాచమల్ల అనిల్ గౌడ్,కోళ్ల ఈశ్వర్,ప్రసాద్ గౌడ్‌లు ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నిరుపేదగౌడ కులస్తుల కుటుంబాలను ఆదుకోవడానికి సేవాభావంతో ముందుకు రావాలన్నారు.అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జోన్న రామకృష్ణ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నార్గం ఉమాశంకర్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ నరసింహ గౌడ్,జనరల్ సెక్రటరీ ఆంజనేయ వరప్రసాద్ గౌడ్,జాయింట్ సెక్రెటరీ పోచయ్య గౌడ్,కోశాధికారి భవానిశంకర్, వెంకటేష్ గౌడ్,కొండలరావు గౌడ్,కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, రామారంశ్రీహరి గౌడ్,సుర్వి శ్రీనివాస్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు సాయినాథ్ గౌడ్,సంపన బోల్ హరిగౌడ్,కనకరాజు గౌడ్,గౌడ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బాలిక దినోత్సవంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డిఎస్పీ శేఖర్ రెడ్డి

**తాండూరు టౌన్ నవంబర్20,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్ కోటి రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జినగుర్తి గ్రామ శివారులో టిటిడబ్లుఆర్ఎస్ స్కూల్ వద్ద పోలీస్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ వారు కలిసి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ...బాలబాలికలు చైల్డ్ లైన్ నెంబర్ 1098ను గుర్తించుకోవాలని డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ ,సెల్‌ఫోన్‌లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని సూచించారు.మూఢనమ్మకాలను ఎక్కువ నమ్మొద్దని బ్యాంకింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో సిసి కెమెరాలను పెట్టుకోవాలని బాల్యవివా హాలపై అవగాహన ఉండాలని బాల్యవిహలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.గంజాయి,డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ,మధుసూధన్ రెడ్డి,ఎస్ఐ విమల,చైల్డ్ హెల్ప్ లైన్ వెంకట్,నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలి

### -ఆలయ భూముల్లో ఇళ్లను క్రమబద్ధీకరించాలి: ఎంపిపి

ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లోని దేవల్ బాలాజీ భూములను పరిరక్షించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన భూములు ఘట్‌కేసర్ పట్టణంలో ఉండగా ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు. బాలాజీనగర్‌లో కొన్ని దశాబ్దాల క్రితం నుంచి దేవాలయ భూముల్లో చేసిన వెంచర్‌లలో స్థలాలు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరిస్తామని మంత్రులు చేసిన వాగ్దానం మేరకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. దేవాలయ భూముల ఆక్రమణలపై అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు కొంతమంది అక్రమార్కులకు సహకరిస్తున్నారని రాత్రికి రాత్రే కబ్జా చేసి కడీలు నాటుతున్నారని ఆరోపించారు. పేదలు ఇండ్లు నిర్మించుకుంటే చర్యలు తీసుకుంటామని అధికారులు బెదిరిస్తున్నారని కూల్చివేస్తే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బాలాజీనగర్ దేవాదాయ భూముల వ్యవహారాన్ని బిజెపి అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లామని ఎండోమెంట్ భూములను అక్రమంగా వినియోగించి స్థలాల వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిపి డిమాండ్ చేశారు.



పెద్ద చెరువు తూము వద్ద కట్టమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి)



పాదయాత్ర పూర్తి అయిన అనంతరం ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి)

# చెరువు నిండింది.. మొక్కు తీరింది..

### - ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు నుండి ఆరుట్ల బుగ్గ జాతర వరకు పాదయాత్ర
### - భారీగా పాల్గొన్న బంటి యూత్ ఫోర్స్ సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు నిండితే ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర ఆలయం వరకు పాదయాత్రగా వస్తానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మొక్కుకున్నారు.మొక్కు తీర్చుకోవడానికి ఆదివారం ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు తుము నుండి ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర ఆలయం వరకు సుమారు 18కిలోమీటర్లు పాదయాత్ర చేశారు.ఈ పాద యాత్ర ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు తూము నుండి మొదలై ఇబ్రహీంపట్నం అంబెద్కర్ చౌరస్తా,సీతరాంపేట,నోముల,మంచాల,ఆరుట్ల మీదుగా బుగ్గ రామలింగేశ్వర ఆలయం వరకు కోనసాగింది.ఇబ్రహీంపట్నం అంబెద్కర్ చౌరస్తా వద్ద మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని పండ్ల మాలతో బంటి యూత్ ఫోర్స్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.పాద యాత్ర సాగే గ్రామాల ప్రజలు,టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి ఘనంగా సాగతం పలి కారు. ఈ పాదయాత్రలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి మహాపడిపూజలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి

## తులేకలాన్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలాన్ గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ సత్తు రామ చంద్రారెడ్డి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో న్విహించారు.ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ సభ్యులు కృష్ణమోహన్ రెడ్డి,విష్ణువర్దన్ రెడ్డి,ఎంపిటిసి నాగమని భాస్కర్,సింగిల్‌విండో వైస్ చైర్మన్ సామ రమీందర్ రెడ్డి,బీరప్ప,యాదగిరి,విజయరగారెడ్డి,శ్రవణ్,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మరకత శివాలయానికి పోటెత్తిన భక్తులు



దర్శనానికి క్యూ లైన్‌లో నిల్చున్న భక్తులు

**శంకర్‌పల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల శ్రీమరకత సోమేశ్వర శివాలయానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. కార్తీకమాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు రద్దీ పెరిగింది. స్వామివారి సర్వదర్శనానికి 2గంటల సమయం పడుతుందని ఆలయ కమిటీ చైర్మెన్ సదాన ఒదంగౌడ్ తెలిపారు. భక్తులు అధికంగా రావడంతో అభిషేకాలు రద్దు చేశారని ఆలయ ప్రధాన అర్చకులు సాయిశివ, ఆలయ కమిటీ సభ్యుడు దయాకర్ తెలిపారు.

## మహా సోపాన మహాపడిపూజ మహోత్సవం



మహాపడిపూజ మహోత్సవంలో పాల్గొన్న మహిళా భక్తులు

**శంకర్‌పల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త :** సహస్ర కళాశార్చన చతురావరణ పూజన సహిత మహా సోపాన పడిపూజ మహోత్సవం సంగారెడ్డి జిల్లా సదాశివపేట అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం జరిగింది. ఈపూజ కార్యక్రమంలో శంకర్‌పల్లి పట్టణానికి చెందిన ఆడపడుచులు మిర్యాల సుజాత ఆధ్వర్యంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో స్పందన, నవ్య,మాల, సంతోష, శాలిని, భాను, ధనలక్ష్మి, తేజ, సునంద, పద్మ, ప్రవీణ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**కొత్తూర్, నవంబర్ 20, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని కేశంపేట్ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు.కొత్తూర్ పట్టణంలోని రిపోర్టర్ మధుసూదన్‌గౌడ్ నివాసంలో వంశీగౌడ్(కన్నెస్వామి) అయ్యప్ప మహాపూజ నిర్వహిం చారు. ఈపూజ కార్యక్రమంలో కేశంపేట్ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొని పూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....దేవుని నామస్మరణలోనే మనిషికి ముక్తి లభిస్తుందని, భగవంతుని ధాన్యంతో మనిషి ప్రశాంతత పొందుతారన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థరెడ్డి, అయ్యప్పస్వాములు ఎర్రవల్లి నాగరాజుచారి, గోపిస్వామి, కనకరెడ్డిస్వామి, వంశీస్వా మి, శేఖర్‌స్వామి, అర్జున్‌గౌడ్, నరేష్‌గౌడ్, విష్ణుమూర్తి, మేకల రాఘవేంద ర్‌యాదవ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రణతిలాలిత్యకు విశ్వగురు రికార్డ్స్ సన్మానం

**ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌కు చెందినఅథ్లెట్ ప్రణతిలాలిత్యకు విశ్వగురు వరల్డ్‌రి కార్డ్స్ సన్మానించి అభినందించింది. హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్‌లో చదువుతున్న అథ్లెట్ క్రీడాకారిణి ఎర్రోళ్ల ప్రణతిలాలిత్య ఇటీవల అసోం రాష్ట్రం గౌహతిలో జరిగిన 37వ జూనియర్ జాతీయ అథ్లెటి క్స్ చాంపియన్‌షిప్‌లో రాణించి అండర్-16 విభాగం హర్డెల్స్‌లో వెండి పతకాన్ని సాధించింది. బాలల దినోత్సవం సందర్భంగా ఆది వారం కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్‌లో జరిగిన కార్యక్రమం లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వ వ్యవస్థాపకులు-సీఈఓ లయన్ సత్యవోలు రాంబాబుతో పాటు తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, భగవద్గీత పౌండేషన్ చైర్మన్ గంగాధ రశా స్త్రీ, ప్రేమ్ నిర్మాణసంస్థ చైర్మన్ ప్రేమ్‌కుమార్, నందిఅవార్డు గ్రహీత-నటుడు రాంకీ, చక్రి నిర్మాణసంస్థ చైర్మన్ కోటేశ్వరరావుల చేతుల మీదుగా ప్రణతిలాలిత్యను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు.



తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ నాయకులు, జిల్లా టిఆర్ఎస్ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**శామీర్‌పేట, నవంబరు 20, ప్రభాతవార్త** తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, టిఆర్ఎస్ బలోపేతం ఉద్యమకారులతో సాధ్యమని జిల్లా నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్, సిహెచ్ రాంచందర్‌యాదవ్‌లు స్పష్టం చేశారు. ఆదివారం శామీర్‌పేటలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ బలోపేతం కూడ తెలంగాణ ఉద్యమకారులతోనే అవుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించకూడదని పార్టీ అధిష్టానం కూడ జోక్యం చేసుకుని ఆదుకోవాలన్నారు. తెలంగాణ సాధనకు పోరాటంలో ఉద్యమంలో పనిచేసిన వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నామని, స్వార్ధరాజకీయాలతో ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులను చైతన్యం చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు ఇదీ తొలి సమావేశమని, త్వరలో రెండవ సమావేశం నిర్వహించనున్నట్లు ఎండి అఫ్జల్‌ఖాన్, రాంచందర్‌యాదవ్‌లు తెలిపారు. ఈ సమావేశంలో పలు మండలాల నుంచి తెలంగాణ ఉద్యమకారులు రవి,చందు,రెడ్డి,నరేశ్‌రెడ్డి, సత్యనారాయణ, నవీన్‌చారి, శ్రీనివాస్, అశ్విన్, ఎండి నిసార్‌అహ్మద్‌ఖాన్, తాడెం కుమార్, మమ్మద్ గౌస్, వెంకటేశ, శాలివాహన, బుర్క వెంకటేశ, భూమిరెడ్డి, షేక్‌సాజిద్, సయ్యద్ ఆరీఫ్, శ్రీనివాస్, బాగయ్య, జంగయ్య, బుచ్చిరాములు, ముత్యంరెడ్డి, ఓమార్క్, సురేశ్‌రెడ్డి, రవి,నర్సింహ్మాగౌడ్, ఆర్.శ్రీనివాస్, బి.బాగయ్య, ఆర్.సాయి పాల్గొన్నారు.

## జానపదకళలకు తెలంగాణలో విశేష ప్రాముఖ్యత

### -మంద హెచ్చు, మంద గొల్ల ఒగ్గు కథ

**ఘట్‌కేసర్, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం యాదవుల మంద హెచ్చు, మంద గొల్ల వారి ఒగ్గు కథ సాంస్కృతిక కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మండపంలో ప్రతిమూడు సంవత్సరాలకు ఒకసాని జరిగే యాదవు వంశీయుల హెచ్చు, గొల్ల ఒగ్గు కథ పూజా కార్యక్రమాన్ని ఆమె ప్రత్యేక పూజ చేసి ప్రారంభించారు. యాదవుల కులదేవతగా భావించబడే గంగాదేవి ప్రార్థణతో కథను మొదలుపెట్టారు. కథా ప్రదర్శనకు ముందు బొమ్మల కొలువులాగా బొమ్మలను వరుసగా ఏర్పాటు చేసి గంగాదేవిని కొలిచారు. చనిపోయిన వ్యక్తి పోటోను ఎదురుగా పెట్టి ప్రదర్శన చేసి ప్రతిరోజు కుంకుమ, పసుపు పెట్టుకొని సాంబ్రాణి పొగవేసి ఒక్కొక్క బొమ్మను బయలకు తీసి కథా ఘట్టాన్ని వర్ణిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో గట్టుమైసమ్మగుట్ట దేవాలయ చైర్మన్ చిత్తారి యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు రామకృష్ణ, ప్రధానకార్యదర్శి సురేశ్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ యాదగిరియాదవ్, సభ్యులు పొన్నయ్యయాదవ్, శంకరయ్య, నర్సింగ్‌యాదవ్, మల్లేశ్, కృష్ణ, జగన్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

## బీఈడీ కళాశాలలో విద్యార్థుల వర్క్‌షాప్ కార్యక్రమం

**షాద్‌నగర్, నవంబర్ 20, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధి చటాన్‌పల్లి గ్రామ సమీపంలోని వివేకానంద బీఈడీ కళాశాలల్లో ఆదివారం ఒరిగామి కళాకారుడు సైకాలజిస్ట్ డాక్టర్ ఎంజీవీ సీతాపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్క్‌షాపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒరిగామి కళాకారుడు సైకాలజిస్ట్ డాక్టర్ ఎంజీవీ సీతాపతి మాట్లాడుతూ... ఈ ఒరిగామి అనేది కాగితం మడతపెట్టుట అని అర్థం, ఒక కాగితంను కత్తిరించకుండా, అంటించకుండా, చించకుండా జ్యామితి ఆకృతులను తయారు చేడమే ఈ కళ యొక్క ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. ఇది జపాన్ దేశానికి చెందిన ప్రాచీన కళ అని, ఈ కళ ద్వార కాగితంను ఉపయోగించి జంతువులు, పక్షులు మొదలగు ఆకృతులు తయారు చేయవచ్చు అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాల సెక్రటరీ శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... జాతీయ విద్యావిధానం అనుసరించి ఈ కాగితపు కళ భావి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు కూడా వారి మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరన విజయ్‌కుమార్, సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



ఒరిగామి కళాతో తయారు చేసిన ప్రతిమలను చూపిస్తున్న విద్యార్థులు తదితరులు



చిట్టంపల్లి అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,భక్తులు, తదితరులు

## చిట్టంపల్లిలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**పూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామంలో ఆదివారం అయ్యప్ప మహా పడిపూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన పలువురు భక్తులు అయ్యప్ప మాలాధారణ చేసి 41రోజులుగా నియమ నిష్ఠలతో ధీక్షలు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలోని శివాలయం ఆవరణలో గురుస్వాముల అద్వర్యంలో భారీఎత్తున పడిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆశీర్వాదంతో ప్రతిఒక్కరు చల్లంగ ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పడిపూజలో పాల్గొన్న భక్తులకు గురు స్వాములు తీర్థప్రసాదాలు అందజేయగా,టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు సిద్ధన్నగారి యాదవరెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు న్యాయవాద,పాత్రికేయ వృత్తి ఉన్నతమైంది

### న్యాయవాది కడుమూరు ఆనందం



న్యాయవాదులను సన్మానిస్తున్న కడుమూరు ఆనందం

**పూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** సమసమాజ స్థాపనకు న్యాయవాద, పాత్రికేయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ప్రముఖ న్యాయవాది కడుమూరు ఆనందం పేర్కొన్నారు.ఆదివారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ వ్యవసాయ క్షేత్రంలో పరిగి నియోజకవర్గం న్యాయవాదులు,పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయస్థానంలో ప్రతి పౌరుడి హక్కులను కాపాడే విదంగా న్యాయవాది ప్రయత్నిస్తే,నాలుగోస్తంభంగా ఉన్న పత్రికలు ప్రజలు, ప్రభుత్వాలకు మధ్య వారధులుగా ఉండి సమస్యల పరిష్కారం దిశగా పయనించడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రజాస్వామ్య మనుగడకోసం అహర్నిషలు కృషిచేసే ఈ వృత్తుల పట్ల ప్రతిఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం పలువురు న్యాయవాదులు,పాత్రికేయులను సన్మానించిన ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్,స.హ చట్టం మండలకన్వీనర్ దేవనోనిగూడెం వెంకటయ్య, వివిధ పార్టీల నాయకులు లక్కం సత్యనారాయణ పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన షాబాద్



అయ్యప్ప స్వామి పడిపూజకు మొక్కుతున్న షాబాద్ జడ్పీటీసీ

**షాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త :** స్వామియే శరణం అయ్యప్ప అంటూ షాబాద్ మార్మోగింది. షాబాద్ మండల కేంద్రం లో శనివారం రాత్రి జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి గృహంలో గురుబ్రహ్మ శ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర యంలో అయ్య ప్పస్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వామి సతీషన్‌నాయర్ పాడిన పాటలకు భక్తులు మంత్రముగ్ధులయ్యారు. ఆయా గ్రామాల స్వాములు తదితరులు పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమానికి జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, పట్నం నరేందర్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ నర్సింగ్ రావు, మాజీ ఏఎంసీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నర్సింహ్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, జీవన్‌రెడ్డి ఉన్నారు.

## నేడు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**శామీర్‌పేట, నవంబరు 20, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల ఎంపిడిఓ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పేర్కొన్నారు. దీనికి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల వారికి, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల వారికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our elinet Shriram City Union Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Gandu Srikanth, S/o. G.Yettaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. **All that the Dismantled house bearing No.143/1, admeasuring 118 Sq.yards, Situated at Meerkhanpet Revenue Village, Akulamailaram Village and Grampanchayat, Kandukur Mandal, Ranga Reddy District and Bounded as follows:-** NORTH: House of K.Sayanna. SOUTH : House of Nakka Maisaiah. EAST : 12'-0* Wide Road. WEST : House of A.Yadaiah. towards security for the loan availed by him. If any person or persons having any claim, right. title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO,**
**A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A,
Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal,
Hyderabad- 500 039
**Cell: 9948104019.**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our clinct Shriram City Union Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Masku Krishna, S/o. Late M.Lakshmaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respct of his property i.e. **All that the house bearing No.3-14, admeasuring 198 Sq.yards, in Survey No.743/E, Situated at Gummadavelly Revenue Village and Gram Panchayat, Kandukur Mandal, Ranga Reddy District and Bounded as follows:-** NORTH : Open Plot of K.Shankaraiah. SOUTH : 15'-0' Wide Road. EAST : Open Plot of Korra Raju. WEST : 15'-0' Wide Road. towards security for the loan availed by him. If any person or persons having any claim. right. title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO,**
**A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A,
Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal,
Hyderabad- 500 039
**Cell: 9948104019.**



రేస్‌ను తిలకిస్తున్న ప్రేక్షకులు



రేస్‌ను తిలకించడానికి వచ్చిన నగర మేయర్, సిపి

# రేస్.. హామారా.. షహార్ జోష్



**రయ్..రయ్ రేసింగ్ సందడి ❁ హోరెత్తిన నగరం**

హైదరాబాద్, నవంబరు 20 ప్రభాతవార్త : రయ్ రయ్ శబ్దాలతో హోరెత్తిన హుస్సేన్ సాగర్ పరిసరాలు. అత్యంత వేగంగా దూసుకుపోతున్న కార్లు.. ప్రేక్షకుల కేరింతలతో హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో సందడి నెలకొంది. వీటిని చూసేందుకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి కేరింతలు కొట్టారు. దూసుకెళ్తున్న కార్లను ఫోన్లలో బంధించేందుకు చాలా మంది ఆసక్తి కనబరిచారు. పురుషులతో పోటీపడి మహిళా రేసర్లు రయ్యూమంటూ కార్లను నడిపారు. కార్లు దూసుకెళ్తున్న శబ్దం కిలోమీటర్ల మేర వినిపించింది. ఇండియన్ రేసింగ్ లీగ్‌లో 12 కార్లు, 6 జట్లు, 24 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ పోటీల కోసం హుస్సేన్ సాగర్ చుట్టూ తెలుగు తల్లి ఫ్లైఓవర్, నెక్లెస్ రోడ్డు, మింట్ కాంపౌండ్, సచివాలయం చుట్టూ ట్రాఫిక్‌ను నిలుపుదల చేశారు. ఖైరతాబాద్ చుట్టుపక్కల కొన్ని రహదారులతో పాటు సాగర్ తీరంలోని మార్గాలు మూసివేయడంతో వాహనదారులు నరకం చవిచూశారు.

**వీక్షించిన మంత్రులు..** హుస్సేన్‌సాగర్ తీరంలో జరుగు తున్న ప్రతిష్టాత్మక ఇండియన్ రేసింగ్ లీగ్‌ను రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మహమూద్ అలీ వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రులను రేసింగ్ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి మేయర్ విజయలక్ష్మీ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, కోశాధికారి పుల్లెంల రవీందర్ కుమార్‌గౌడ్, టిఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి తలసాని సాయి తదితరులు పాల్గొన్నారు.

**కార్ రేసింగ్‌లో మరో ప్రమాదం..**

వరుస ప్రమాదాలతో కార్ రేసింగ్ ఆలస్యంగా జరిగింది. చెన్నై టర్బో రైడర్స్ మహిళా రేసర్‌కు గాయాలయ్యాయి. క్వాలిఫైయింగ్ రేసులో గోవా ఏసెస్ రేసింగ్ కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఐమాక్స్ మలుపు వద్ద కార్లు బారికేడ్‌ను ఢీకొట్టిన ఈ ఘటనలో ఇద్దరు రేజర్లకు గాయాలయ్యాయి. శనివారం మధ్యాహ్నం ట్రయల్ నిర్వహిస్తున్న క్రమంలోనూ ఐమాక్స్ వద్ద ఒక చెట్టు కొమ్మ విరిగిపడింది దీంతో అటువైపు నుంచి వేగంగా దూసుకొస్తున్న కారు ముందు భాగంలో కొమ్మపడింది. కారును ఆపి మెకానిక్ షెడ్‌కు తరలించారు. చిన్న మరమ్మతుల అనంతరం తిరిగి దూసుకెళ్లింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు ఎలాంటి ఇబ్బంది కలగలేదు.



ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్) హుస్సేన్ సాగర్ పరిసరాల్లో కొనసాగింది. రెండో రోజు ఆదివారం రేసింగ్ ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. ఉదయం 8 గంటల నుంచే సందర్శకులను గ్యాలరీల్లోకి అనుమతించారు. విదేశాల్లో ట్రాక్‌పై కార్లు పరుగెడుతుంటే టీవీల్లో చూసిన అభిమానులు.. ఇప్పుడు అలాంటి రేసులను నగరంలోనే వీక్షించారు. కొత్తగా నిర్మించిన ట్రాక్‌పై కార్లు పరుగులు తీశాయి. కళ్లు మూసి తెరిచే లోపు దూసుకెళ్తూన్న కార్లను చూసి చాలా మంది సంభ్రమాశ్చ ర్యాలకు లోనయ్యారు. గంటకు 200 కిలోమీటర్లకు పైగా వేగాన్ని నమోదు చేశారు. రెప్పపాటులో కార్లు రయ్యిన దూసు కెళ్లి కనుచూపుమేర నుంచి మాయమైపోయేలా రేసు కొనసా గింది. ఎన్‌టిఆర్ గార్డెన్ చుట్టూ హెచ్‌ఎండిఎ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన 2.7 కిలోమీటర్ల రేసింగ్ ట్రాక్‌పై కార్లు దూసుకెళ్లాయి. ఈ లీగ్‌లో పాల్గొన్న కార్లన్నీ పెట్రోలుతో నడిచేవి. కారు గరిష్ట వేగం 260కిలోమీటర్లు, 2.7 కిలోమీటర్ల ట్రాక్‌ను ఒక్కో కారు నిమిషం నుంచి ఒకటిన్నర నిమిషంలో చుట్టివచ్చేశాయి. రెప్పపాటు తో

**ఇదెక్కడి తీరు..వీఐపీ టికెట్ తీసుకున్నా అనుమతించరా?..**

ఇండియన్ రేసింగ్ లీగ్ ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతుందా అంటూ ఎదురుచూసిన కొందరు ఫ్యాన్స్‌కు నిరాశే ఎదురైంది. వీఐపీ టికెట్ తీసుకున్నా పలువురు ఫ్యాన్స్‌ను పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. రూ.6వేల నుంచి రూ.12వేల వరకు ధర పెట్టి టికెట్లు కొంటే లోపలికి పంపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఐపీ గ్యాలరీలో టికెట్ తీసుకున్న వారు వీఐపీలు, పోలీసుల కుటుంబ సభ్యులతో గ్యాలరీ నిండిపోయింది. ఓవర్ లోడ్ కారణంగా లోపలికి అనుమతించడంలేదని పోలీసులు చెప్పారు. దీంతో పలువురు అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది.

# కురుమ గొల్లల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేశారు

**హోంమంత్రి మహమూద్‌అలీ ■ కాళీమందిర్‌లో కన్నుల పండువగా సాగిన కురుమ సంఘం సమ్మేళనం**

**ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన నేతలు**



కురుమ సంఘం దసరా, దీపావళి 44వ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మూద్ అలీ తదితరులు

నార్సింగి, నవంబర్ 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని కురుమ గొల్లల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని హోంశాఖ మంత్రి మహ్మూద్ అలీ పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ లోని కాళీమందిర్ ఆవరణలో రాష్ట్ర కురుమ సంఘం దసరా, దీపావళి 44వ, సమ్మేళనం కార్యక్రమం ఆద్యాంత కన్నుల పండువగా సాగింది. మహిళలు అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడి,పాడి ఆనందపరవశులయ్యారు. అలాగే చిన్నారులకు పరుగు పందెం, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించి అభినందిం చారు. పలువురు మహిళలు మహిమాన్విత ఆరె మైసమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహ్మూద్ అలీ మాట్లాడుతూ ఇతర దేశాలలో కేవలం రెండు, మూడు పండగలుంటాయని భారతదేశంలో ఏడాది పొడవునా పండగలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంద న్నారు. మనుషులందరిలో రక్తం ఎరుపుగానే ఉంటుందని, మన మంతా ఒక్కటేనని తెలిపారు. కుల, మత పట్టింపులకు పోకుండా అందరం కలిసిమెలిసి ఆనందంగా ఉందామన్నారు. పండగలు మనలో సోదర, సౌభా తృత్వాలను పెంచుతాయన్నారు. గత 50 ఏళ్లుగా నేను సదర్ ఉత్సవాలలో పాల్గొంటూ ఆనంద పడుతున్నానని తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పతకాల వలన తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందు తుందన్నారు. మన రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ శాంతులతో, సోదరుల్లాగా కలిసి మెలిసి ఉండేలా ఆశీర్వదించాలని ఆరెమైసమ్మ అమ్మ వారిని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషం మాట్లాడుతూ కురుమ గొల్లలు మాట ఇస్తే మడమ తిప్పబోరని తెలిపారు. కోకాపేట్‌లో సిఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రారంభమైన ఆత్మగౌరవ భవన నిర్మాణం వేగంగా జరుగుతుందని, త్వరలోనే సిఎం చేతులమీదుగా ఆ భవనంను ప్రారంభించుకొని అక్కడే భారీగా మళ్లీ ఓ సారి సమావేశం నిర్వహిస్తామన్నారు. గత నాలుగున్నర దశాబ్దాలుగా కురుమ లంతా కలిసి దసరా, దీపావళి సమ్మేళనం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకలు కురుమల్లో ఐక్యత భావంను పెంచుతాయన్నారు. చెల్లని చెక్కులు ఇచ్చే రాజగో పాల్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేయడంను కురుమ, గొల్లలు పట్టించుకోవడం లేదని, ఇటీవల తను చేసిన ధర్నాలో కురుమ ఏతరులే అధికంగా ఉన్నారన్నారు. నేషనల్ బ్యాంకుల్లో అకౌంట్లున్న కురుమ గొల్లలందరికి డబ్బులు వచ్చాయని, గ్రామీణ బ్యాంకుల అకౌంట్లున్న వారికి డబ్బులు రాలేదని, త్వరలో వచ్చేలా చూస్తామన్నారు. గొర్లు మేపేందుకు స్థలం లేదని, రూ.లక్షా 75.వేలు పెట్టి మనం ఇప్పిస్తే దళారులకు రూ.50 వేలు నష్టపోయి రూ.లక్షా 25.వేలకే లబ్ధిదా రులు అమ్ముకుంటున్నారని, అందుకే నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలోకే రూ.లక్షా 75.వేలు వేయాలని సీఏంను మేము కోరామన్నారు. మా కోరిక మేరకే ఇటీవల ఆ డబ్బులు వచ్చాయన్నారు. ఓడిపోయిన బాధలో రాజగోపాల్‌రెడ్డి చిల్లర చేష్టలకు పాల్పడుతున్నారని, వాటిని మునుగోడు ప్రజలు నమ్మడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటక మాజీ మంత్రి రేవణ్ణ, గద్వాల జడ్‌పి చైర్ పర్సన్ సరిత, నాయకులు బండారు నారాయణ, దేవర కరుణాకర్, క్యామ మల్లేష్, శ్రీకాంత్, మల్లేష్, నర్సిహ్మా, అరుణ్ కుమార్, సూరి, ప్రేమ్‌రాజ్, పుష్ప నాగేష్, సంపత్, అమర్‌నాథ్, శ్యామల, కుమార స్వామి, బాలమణిలతో పాటు వందలాది మంది కురుమలు పాల్గొన్నారు.

# ఎక్కడ బ్రాహ్మణుడు భయరహితంగా ఉంటాడో ఆ రాష్ట్రం, దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది

**బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ**




నాగఫణి శర్మను సన్మానిస్తున్న సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 20, ప్రభాతవార్త : బ్రాహ్మణ సంఘాలు అన్ని సంస్థలుగా ఐక్యమత్యంతో సమాజహితం కోసం ఓ వ్యవస్థగా మారాలని అదే కలియుగంలో బలం అని బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. ఆదివారం బ్రాహ్మణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని పుచ్చలపల్లి లీలా ఫంక్షన్‌హాల్‌లో డా.ఏ.వి.ఆర్.మూర్తి అధ్యక్షతన కార్తికమాస వనసమారాధన మహోత్సవం జరిగింది. అవధానం ప్రక్రియ ఆరంభించిన ఎన్నెన్నో ఒరవళ్ళకు శ్రీకారం చుట్టి సహస్రవధానం ద్విసహస్రవధానం ప్రక్రియలతో బృహత ద్విసహస్రావధానిగా విశ్వఖ్యాతి గడించి 50ఏళ్ళు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న అవధాన ఫణి బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మకు బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ శరీరానికి శిరస్సు ఎలాగే సమాజానికి బ్రాహ్మణుడు అలా అని వ్యక్తి శ్రేయస్సు కన్నా సమాజ సంక్షేమమే బాధ్యతగా బ్రాహ్మణలు జీవిస్తారని కానీ వారి జీవనం దుర్భరంగా నిరాదరణకు గురైతొందని, బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉంటే అది ఎంతో బలం అని అన్ని కులాలను, మతాలను ఆదరించేదే హైందవ ధర్మం అని అన్నారు. అమ్మ దయతో ఆ సరస్వతీ మాతనే నన్ను ఆవహించి నాచేత అక్షరం పలికిస్తుందని పదమూడవ ఏట ప్రారంభమైన రచనా ప్రయాణం ఎన్నో వేల కవితలు, గ్రంధాలు వ్రాశానని, కాశ్మీరు సమస్యపై మోడీ చేపట్టిన చర్యకు అనుగుణంగా విశ్వభారతం అనే గ్రంథం వ్రాయడం జరిగిందన్నారు. యాభై ఏళ్ళ తన అవధాన ప్రక్రియలో సహస్రావధానం ద్విసహస్రావధానం బృహ సహస్రావధానాలు వంటివి 1500లకు పైగా చేయడం జరిగిందని అన్నారు.

# తిరుమలగిరి డంపింగ్ యార్డును తొలగించాలి



**కంటోన్మెంట్, నవంబర్ 20, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు తిరుమలగిరి కమ్యూ నిటీ హాల్‌ను పున రుద్దరిం చాలని, డంపింగ్ యార్డును వెంటనే తొలగించ కపోతే ఆందోళన కా ర్యక్రమాలను ఉధృ తం చేస్తామని కం టోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం 7వ వార్డు తిరుమలగిరి గాంధీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన ని రసన ధర్నా కార్యక్రమానికి జె.ఎం.ఆర్.ముఖ్య అతిధిగా హాజరై ప్రసం గించారు. డంపింగ్ యార్డు వల్ల చుట్టుప్రక్కల వారు అనారోగ్యానికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుభాకార్యాలు జరుపుకునేం దుకు ఏర్పాటు చేసిన గాంధీకమ్యూనిటీ హాల్‌ను డంపింగ్ యార్డుగా మార్చడంతో ప్రజ లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. డంపింగ్ యార్డు స్థలా న్ని కమ్యూనిటీ హాల్ స్థలానికి కెటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కోట్లాధి రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్, భాగ్యశ్రీ, లోకనాధం, నళిని కిరణ్, 7వ వార్డు శ్యామ్ యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా కంటోన్మెంట్ బోర్డు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్లే కార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు.






లేపాక్షి దుకాణ ముఖద్వారం, అందుబాటులో ఉన్న ఫర్నీచర్

## ఘనంగా నాచారంలో లేపాక్షి అవుట్ లెట్

# ప్రధమ వార్షికోత్సవాలు

**వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కష్టమర్లకు పెరల్స్, డైమండ్స్ బహుమతులు**

నాచారం, నవంబర్ 20 ప్రభాతవార్త: నాచారం ప్రధాన రోడ్డులో ఉన్న లేపాక్షి ఫర్నీచర్ అండ్ ఇంటీరియర్స్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు శాంతి సాయిజన్ శేఖర్ హాజరై వేడుకలను లాంఛనంగా ప్రారంభించి యాజ మాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఫర్నిచర్ ఇంటీరియర్స్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ ఈ ప్రాంతంలో ఉండటం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అన్ని వర్గాల వారు కొనుగోలు చేసే విధంగా ఇక్కడ అన్ని రకాల ఫర్నిచర్స్ ఉన్నాయని చెప్పారు. అనంతరం సంస్థ ప్రొప్రేటర్ శ్యామ్‌కుమార్ అగర్వాల్, డైరెక్టర్లు గిరిష్‌కుమార్, రీతా అగర్వాల్ మాట్లాడుతూ విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసి లేపాక్షి అవుట్ షోరూం స్టేట్ ఆఫ్‌ది ఆర్ట్‌గా వెలొగొందుతుందన్నారు. కష్టమర్లకు తగిన విధంగా ఇంటిరియర్ పూర్తి చేసేందుకు వివిద డిజైన్లలో గార్డెన్లతో పాటు రంగు రంగుల ఎంపిక ఇక్కడి ప్రత్యేకత అన్నారు. ఇక్కడి ఫర్నిచర్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ నుంచి క్లయింట్‌కు డైరెక్ట్‌గా డెలివరీ చేయడం తమ లేపాక్షి ఫర్నీచర్ ప్రత్యేకత అన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కష్టమర్లకు డైమండ్స్, పెరల్స్‌ను గిఫ్టుగా ఇస్తున్నామని వారు చెప్పారు.



లేపాక్షి ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, చిత్రంలో రీతా అగర్వాల్, యాజమాన్యం, లేపాక్షి సిబ్బంది తదితరులు

## భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన

# మహత్తర పోరాటం.. సాయుధ పోరాటం

**తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్**




ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్

హైదరాబాద్, నవంబరు 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో పాటే ప్రాణంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో తెలంగాణ సాహితీ ఫెస్ట్ ప్రారంభమయ్యాయి. నిర్వాహక సంస్థ రాష్ట్ర కార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూలూరీ గౌరీ శంకర్ హాజరై ప్రసంగించారు. పాట తెలంగాణకు కాపలాదారి, సెంట్రి, రక్షణ కవచమ న్నారు. తెలంగాణ కవులు, రచయితల పోరు వారసత్వాన్ని కొనసాగిస్తూ మతత త్వానికి వ్యతిరేకంగా ఈ తరం కవులు, రచయితలు పాటలు రాయాల్సిన అవసరం ఉందని, కవితలల్లాలి అని, తెలంగాణ నేల అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ మతసామరస్యానికి తిరుగు లేని అడ్డ అని తమ కలాలతో గళాలతో చాటిచెప్పాలన్నారు. చరిత్రను వక్రీకరించే పనుల్లో మతోన్మాద శక్తులు పనిచేస్తున్నాయని అన్నారు. తెలంగాణ గంగా జమునా తెహజీబ్ సంస్కృతి అని కొనియాడింది మహాత్మగాంధీయేనని మరిచిపోయారని అన్నారు. అటు ఖాసీం రజ్వీ సైన్యానికి వ్యతిరేకంగా హిందూ ముస్లింలు కలిసి పోరాడారని, ఇటు హిందూ జమీందారులకు వ్యతిరేకంగా పోరాడిన వారంతా హిందువులేనని తెలంగాణ పోరాటాలను తిరగేస్తే స్పష్టమవు తుందని అన్నారు. మతం పేరుతో తెలంగాణ పోరాటాన్ని చూడడం చరిత్రహీనులు చేసే పని గానే భావించాలని, తెలంగాణకు మతంమత్తు మందును ఎక్కించాలని చేస్తున్న ప్రయత్నాలను ఇక్కడి ప్రగతిశీల శక్తులైన కవులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు తిప్పికొట్టితీరుతారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం ఒక మతానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు, అది భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటమని అన్నారు. ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న మాట్లాడుతూ ఆధిపత్య భవజాలానికి వ్యతిరేకంగా పాటలు రాయాలన్నారు. పాట సజీవమైందని, తెలంగాణ రావడానికి పాట ఎంతో తోడైందన్నారు. సుద్దాల హనుమంతు, గద్దర్ వంటి వారు పాటకు ప్రతినిధులుగా నిలిచారన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, ప్రముఖ సాహితీ, సినీ విమర్శకులు తెలకపల్లి రవి, ప్రముఖ సినీనటులు మాదాల రవి, సామాజిక కార్యకర్త, రచయిత్రి పిఏ.దేవవి, ప్రముఖ గాయనీ విమలక్క, కవి యాకూబ్, ప్రముఖ గీత రచయిత కె.దేవేంద్ర, ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి కట్టా నరసింహా, తెలంగాణ సాహితీ అధ్యక్షుడు వల్లభాపురం జనార్దన, ఉపాధ్యక్షుడు రాంపల్లి రమేశ్, కోశాధికారి అనంతోజు మోహనకృష్ణ, తంగిరాల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిన ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ ఐ.వి.వరప్రసాద్‌రెడ్డి వీడియో సందేశాన్ని పంపారు.

# వ్యభిచార ముఠా గుట్టురట్టు

**5గురు నిర్వాహకుల అరెస్టు**

గచ్చిబౌలి, నవంబరు 20 ప్రభాతవార్త : గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టును రట్టు చేసి 5గురు నిర్వాహకులను అరెస్టు చేసిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్‌లో గల ఓయో హోటల్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎహెచ్‌టియు బృందంతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పంజాబ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువతులను రక్షించి రెస్క్యూ హోంకు తరలించారు. వీరితో పాటు వ్యభిచార కేంద్రాన్ని నిర్వహిస్తున్న బేగంపేటకు చెందిన మహ్మద్ సల్మాన్(23), మహ్మద్ అబ్దుల్ కరీం(36)లను అదుపులోకి తీసుకున్నారు. వీరు ఇచ్చిన సమాచారంతో ఈ కేంద్రం ముఖ్యనిర్వాహకులు మాసబ్‌ట్యాంకుకు చెందిన మహ్మద్ ఆదీం(31), టోలిచౌకికి చెందిన మహ్మద్ సమీర్(27), సోమాజిగూడకు చెందిన హర్బిందర్ కౌర్(29)లను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మహ్మద్ అదీం దేశంలోని పలు ప్రాంతాల నుంచి యువతులను తీసుకువచ్చి, ఈ కేంద్రంలో ఉంచి వ్యభిచారం చేయిస్తున్నాడని, విటుల వద్ద 10వేల రూపాయలు తీసుకొని యువతులకు 2నుంచి 3వేల రూపాయలు చెల్లిస్తున్నాడని విచారణలో తేల్చారు. దీంతో పాటు మహిళా నిర్వాహకురాలు హర్బిందర్ కౌర్ బ్యాంకు ఖాతాల ద్వారా లావాదేవీలు నిర్వహించినట్లు గుర్తించారు. ఈమేరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## వరకట్న వేధింపులతో

# యువతి ఆత్మహత్య

బేగంపేట నవంబరు 20, ప్రభాతవార్త : భర్త,అత్తింటి వారు అదనపు కట్నం కోసం పెట్టే వేధింపులు తాళలేక శిరీషా (23) అనే వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. మౌలాలి సమీపంలోని కైలాసగిరి హెచ్‌బి కాలనీకి చెందిన గొల్లూరి పోశెట్టి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. అతని కూతురు శిరీషా(23)కు బేగంపేట బాలంరాయి అంబేద్కర్‌నగర్ కు చెందిన ఇటికె శివ (31)తో మార్చి 27వతేదీన వివాహం జరిగింది. పెళ్లి సమయంలో వరుడికి ఆరు తులాల బంగారం, ద్విచక్రవాహనం ముట్టజెప్పారు. మరో ఐదు లక్షల రూపాయలను కట్నంగా ఇవ్వడం కోసం ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో కొంత మొత్తాన్ని ముట్టజెప్పారు. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే ఇస్తానని హామీ ఇచ్చాడు. మిగిలిన కట్నం ఇవ్వడంలో కొంత ఆలస్యం జరగడంతో పుట్టింటి నుంచి కట్నం సొమ్మును తీసుకు రావాలని భర్త శివ అతని కుటుంబ సభ్యులు శిరీషాను వేధించడం ప్రారంభించారు. తట్టుకోలేని బాధితురాలు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయాన్ని శివ బంధువు రవి అనే వ్యక్తి శిరీషా ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని ఆమె తల్లి దండ్రులకు సమాచారం అందించారు. దీంతో వారు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసారు. తన కుమార్తె మృతిపై అనుమానాలున్నాయని, అల్లుడు శివ, అతని తండ్రి ఈశ్వర్, తల్లి శాంతి బాయి వేధింపుల కారణంగానే తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు బేగంపేట అదనపు ఇన్స్‌పెక్టర్ డెబోరా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# యువకునిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

## పోలీసులకు ఫిర్యాదు

బేగంపేట నవంబరు 20,ప్రభాతవార్త : పరేడ్ గ్రౌండ్ వద్ద నిలుచుని ఉన్న ఓ యువకుడిపై గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు అకారణంగా దాడి చేసిన ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. సికింద్రాబాద్ జనరల్ బజార్ మహంకాళీ ఆలయం సమీపంలో నివసించే షారూఖ్ షేక్ అనే యువకుడు జ్యూయలరీ షాపులో పని చేస్తుంటాడు. శనివారం సాయంత్రం 6గంటల 30నిమిషాలకు సమయంలో వేరే వారితో మాట్లాడుతుండగా గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు తనపై అకారణంగా చేతులతో పిడిగుద్దులు గుద్దుతూ దాడి చేసారని,తాను ఎందుకు కొడుతున్నారు.మీరు ఎవరు అంటూ ప్రశ్నించినా వినిపించుకోకుండా దాడి చేసారని, ఈ దాడిలో తనకు ముఖం, నుదుటిపై గాయలయ్యాయని తనపై దాడి చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు షారూఖ్ షేక్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. అతని ఫిర్యాదు మేరకు ఎస్సై ఆర్.జయచందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.